MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 5-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# వైభవం.. ధ్వజారోహణం

- శాస్త్రోక్తంగా పూర్తయిన వేడుక
- సంతాన ప్రాప్తి కోసం మహిళలకు గరుడ ప్రసాదం
- భేరీపూజతో ముక్కోటి దేవతలకు ఆహ్వానం
- నేడు కల్యాణంలో కీలక ఘట్టమైన ఎదుర్కోలు ఉత్సవం

4లో

# రానున్న కాలంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తాం

సన్న బియ్యం పంపిణీ తో పేదల కండ్ల లో ఆనందాన్ని చూస్తున్నాం

నకిలీ మద్యంపై ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

2లో

## పర్ణశాల దర్శనం..

# పరమపావనం



### వనవాసంలో రాముడు నడయాడిన పుణ్యభూమి

### ఇప్పటికీ నారచీరలు, మాయలేడి అడుగుల ఆనవాళ్లు

**భద్రాచలం**

పవిత్ర గోదావరి తీరంలో సీతా లక్ష్మణ సమేతుడైన శ్రీ రాముడు వెలిసిన పర్ణశాల పుణ్యక్షేత్రం శ్రీరామనవమికి ముస్తాబవుతోంది. ఈ నెల 6న సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామివారిని దర్శించుకున్న భక్తులందరూ ఇక్కడి రామాలయానికి వస్తుంటారు. ఈ నేపథ్యంలో పర్ణశాల ప్రత్యేకతను తెలుసుకుందాం.

**పంచవటీ కుటీరం..**

వనవాస కాలంలో సీతారామలక్ష్మణులు గోదావరి తీరంలోని ఐదు మర్రి చెట్లు కలిసి ఉన్న చోట పంచ వటీ కుటీరం నిర్మించుకున్నారు. శ్రీరాముడు

2లో



# వైభవం.. ధ్వజారోహణం

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన ధ్వజారోహణ వేడుకను ఆలయ అర్చకు లు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. శ్రీ మహా విష్ణువుకు ప్రీతిపాత్రుడైన గరుత్మంతుడి చిత్ర పటాన్ని తెల్లటి వస్త్రంపై చిత్రించి ధ్వజస్తంభంపై ఎగురవేశారు. ఉదయం యాగశాలలో తిరువారాధన, సేవా కాలం, నివేదన, మంగళాశాసనం, తీర్థప్రసాద విని యోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఉండేందుకు సేనాధిపతి, విఘ్ననాశకుడు అయిన విశ్వక్సేన అర్చన గావించి, పుణ్యావాచనం, మూర్తి కుంభావాహన, భద్రక మండల ఆరాధన, ద్వార తోరణ ఆరాధన నిర్వహించి నవాహ్నిక దీక్షకు అగ్ని ప్రతిష్ఠాపన చేశారు. గరుడ పటంతో యాగ శాల నుంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణగా తీసుకొచ్చి ఆరాధన చేశారు. గరుడ మహా సంకల్పం, గరుడ గద్యనం, గరుడ మంగళాష్టకాలను ప్రధానార్చకులు పఠించగా, మంగళ వాయిద్యాల నడుమ ధ్వజారోహణం గావించారు. అనంతరం బలిహరణం చేసి, సంతానం లేనివారికి గరుడముద్దలను ప్రసాదంగా అందజేశారు. ఈ గరుడ ముద్ద తీసుకున్న వారికి సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈ ప్రసాదాన్ని స్వీకరించేందుకు మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇక సాయంత్రం యాగశాలలో భేరీ పూజ నిర్వహించి.. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముక్కోటి దేవతలను ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ ఈఓ ఎల్. రమాదేవి , ఏఈఓలు శ్రవణ్ కుమార్ , భవాని రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు , వేద పండితులు పాల్గొన్నారు.

'అందమైన మా రామయ్య వంశమే గొప్పది' అం టూ ఆయన తరఫు అర్చకులు ఒకవైపు.. 'కాదు..కాదు.. మా చక్కనైన సీతమ్మ తల్లి వంశమే గొప్పది' అంటూ మరోవైపున అమ్మవారి తరఫు అర్చకులు.. ఇలా లయబద్ధంగా నాట్యమాడుతూ సరదాగా సాగే ఎదుర్కోలు వేడుకలకు శనివారం సాయంత్రం మిథిలా స్టేడియం వేదిక కానుంది. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్స వానికి ఘడియలు సమీపిస్తున్న తరుణంలో కీలక ఘట్టమైన ఎదుర్కోలు ఉత్సవానికి ఆలయ అర్చకు లు, అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. హిందూ సంప్రదాయం ప్రకారం జరిగే ప్రతీ కల్యాణంలోనూ ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు. ఇక ఆదర్శ జం టకు ప్రతీకలైన శ్రీ సీతారాముల తిరు కల్యాణం సందర్భంగా స్వామి, అమ్మవార్ల వంశాల గొప్పదనాన్ని వివరించే ఈ వేడుక ఆద్యంతం భక్తులకు కనువిందు చేస్తుంది. మిథిలా స్టేడియం సీతమ్మ వారికి మిథిలా నగరం కాగా, మరో పక్కనున్న వైకుంఠ ద్వారం రామయ్యకు చెందిన అయోధ్యగా అభివర్ణిస్తూ పండితులు కనులపండువగా ఈ వేడుక జరుపుతారు. అలాగే హిందూ, ముస్లింల మధ్య సామరస్యాన్ని పెంపొందించేలా భక్తులందరికీ పన్నీరు చల్లడం ఈ ఉత్సవంలో మరో ప్రత్యే కథ. గోల్కొండ నవాబైన తానీషాను స్మరింపజేస్తూ భద్రాచలం దేవస్థానంలో ఈ సంప్రదాయాన్ని ఇప్పటికీ కొనసాగించడం విశేషం. కాగా నవాహ్నిక తిరుకల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం, సోమవారం పట్టాభి ,షేకం వేడుకలు జరపనున్నారు.

# రానున్న కాలంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తాం





**క్రైమ్ మిర్రర్, నాంపల్లి :** రానున్న కాలంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లి మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి కొనుక్కొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని ప్రారంభించారు. అనంతరం ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుంది అనడానికి నిదర్శనం ఈ సన్న బియ్యాన్ని అందించడమేనని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్ధిదారులు అవి తినకుండా అమ్ముకునే వారని ఆ లాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వమే సన్న బియాని అందించి వారు తినడానికి వీలుగా ఉండే అవసరమైన బియ్యాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపాడు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డు వున్న లబ్ధిదారులకు సన్న బియ్యం అందించి నేడు వారి కండ్ల ల్లో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు ఒక కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సన్న బియ్యంతో పాటు నిత్యవసర పలు రకాల వస్తువులను ఉచితంగా లేక చౌక ధరలు అందించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపాడు. ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులు తమ పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలని ప్రభుత్వం అందించే మద్దతు ధర రైతులకు లభిస్తుందన్నారు. దళారుల మాయమాటలు నమ్మి మోస పోకుండా ధాన్యానికి మద్దతు పొందాలని ఆయన తెలిపాడు. మండలంలోని గానుగు పల్లి గ్రామంలో బయటపడ్డ నకిలీ మద్యంపై ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని దానికి కారణమైన వారందరినీ కఠినంగా శిక్షిస్తామని అన్నారు. బెల్ట్ షాపుల విషయంలో తను కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ గుగులోతు దేవ సింగ్, ఎంపీడీఓ రామకృష్ణ శర్మ, పి ఎ సి ఎస్ చైర్మన్ గట్టు పల్లి నర్సిరెడ్డి, మాజీ జెడ్ పి టి సి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు పూల వెంకటయ్య, ఏరెడ్ల రఘు పతి రెడ్డి, పెద్దిరెడ్డి (రాజు) సంజీవరెడ్డి, పానుగంటి వెంకన్న గౌడ్, నాంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పానుగంటి వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నేతల కొండలు, సీనియర్ నాయకులు విష్ణుమూర్తి, గఫార్, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు, పిఎసిఎస్ సిబ్బంది, పోలీస్ భద్రత సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్ణశాల దర్శనం.. పరమపావనం

మొదటిపేజీ తరువాయి

14 ఏళ్ల పాటు సీతమ్మతో కలిసి వనవాసం చేయగా, పర్ణశాల ప్రాంతంలోనే రెండున్నర సంవత్సరాలు నివసించినట్లు ప్రతీతి. అక్కడ నిత్యం ప్రవహించేవాగు వద్ద సీతమ్మ స్నానం చేసినట్లు చెబుతారు. ఆ తర్వాత ఇక్కడి రథంగుట్టపై ఆమె ధరించే చీరలు ఆరవేయగా, దానిపై ఆ చీరల ఆనవాళ్లు ఏర్పడి నట్లు ఒక కథనం. ఇక్కడ ప్రవహించే గోదావరి నది అత్యంత పావనమైనదని కొన్ని ప్రత్యేక సందర్భా ల్లో సీతమ్మవారు స్నానమాడిన సీతవాగు లక్ష్మణ స్వామి బాణాహతికి ఏర్పడిన పుణ్యతీర్థమని చెబుతారు. శ్రీరాముడు కూర్చున్న రాతి సింహాసనం, నార చీరలు, సీతమ్మ ఉపయోగించిన పసుపు, కుంకుమ రాళ్లు మాయలేడి అడుగుల గుర్తులు, శ్రీరామ పాద చిహ్నములు, సీతారాము లు ఆడుకున్న వామన గుంటలు, కందమూలాలను ఆరగించిన రాతి కంచాలను ఇప్పటికీ పర్ణశాలలో దర్శించుకోవచ్చు.

# ప్రజా పాలనలో పేదలకు సన్నబియ్యం



**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలో కొర్ర తండాలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చౌకదారుల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తండావాసులకి బియ్యాన్ని అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గిరిజన ప్రాంత ప్రజలకు అభివృద్ధి చేకూరుస్తూ ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రతి ఒక్క గిరిజన వాసులు తండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్ నాయక్, కోర్ర జాగ్రామ్ నాయక్,మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాం, మాజీ ఉప సర్పంచ్ కొర్ర నాను,శంకర్, కొర్ర శ్రీను నాయక్, శంకర్ నాయక్, మంగ్త నాయక్,గోవర్ధన్,కరంటోత్ రాములు, కొర్ర మోహన్,లాల్ సింగ్,కొర్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు






## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**పెద్ద కొడప్గల్ క్రైమ్ మిర్రర్:** పేదల పెన్నిధి సిఎంఆర్ఎఫ్ అని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిప్ప మోహన్ అన్నారు. శుక్రవారం పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామనికి చెందిన నీరుడి అశోక్ కు రూ. 21వేలు,రీమా బాయి రూ. 32 వేలరూపాయల సిఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని పదిలక్షలరూపాయలు పెంచి బీద ప్రజలను ఆదుకుంటుందని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ముఖ్యమంత్రి సహాయ నిధి సాయాన్ని బాధితులకు అందజేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ గోకన్ గంగాగౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్,నాయకులు మల్లప్ప పటేల్, ఇస్మాయిల్ పటేల్, యూసఫ్ పటేల్,పాండు నాయక్, బార్ద్యానాయేక్,శేక్ చాంద్ పాషా, శంకర్, పర్వయ్య, మొగులయ్య, రియాజ్ పటేల్, సుధార్, కుమార్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణ పరిధిలోని రెండో వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సిసి రోడ్డు పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో కల్వకుర్తి పట్టణం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. పురపాలీకను అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ జమ్మల శ్రీకాంత్, పాండురంగారెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సన్న బియ్యం పథకం పేదలకు పరమాన్నమే : కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు**

**గుండాల క్రైమ్ మిర్రర్ యాదాద్రి భువనగిరి :** పౌర సరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకం తో పేదలకు పరమాన్నం ప్రసాదించిన కనిపించే దేవుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ అయ్యాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సన్న బియ్యం పథకం ప్రారంభంలో భాగంగా శుక్రవారం గుండాల రేషన్ షాప్ లో లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పేదలు సైతం సన్న రైస్ ను తినాలన్న ఆలోచనతో, దొడ్డు రకం బియ్యం బ్లాక్ మార్కెట్ జరిగి రీసైక్లింగ్ ద్వారా సన్నబియ్యం గా మార్చి బ్రాండెడ్ సంచులలో అమ్ముతూ.. ఈ క్రమంలో వచ్చిన పిండిని ఆహార పదార్థాలలో కల్తీ కి వాడుతున్నారని, అక్రమ వ్యాపారంతో సొమ్ము చేసుకుంటున్నారని, తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని పసిగట్టిన రాష్ట్ర ప్రభుత్వం, తామే బాధ్యత తీసుకొని నిజమైన సన్న బియ్యం పేదల కడుపు నింపడంలోనే ఆనందం దాగుందని ఒక అడుగు ముందుకేసి ఒరిజినల్ సన్నాలు పంపిణీ నిజంగా హర్షించదగిన విషయం అని కొనియాడారు తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున ప్రతినెల బియ్యం అందించటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం - అభివృద్ధికై రెండింటిలోనూ.. లక్ష్యంగా 5జి స్పీడుతో ముందుకెళ్తుందని బావప్రకటన చేశారు, దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల దృష్టి ని ఆకర్షించిందని ప్రజలు గ్రహించాలని కోరారు, అనంతరం సీఎం రేవంత్ రెడ్డి





చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గుండాల గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నెపర్తి నరసయ్య, కొడపర్తి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ వేంకన్న, అనిల్, ఎలికట్టి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండలంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**ఉచిత సన్నబియ్యాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి**

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భారతదేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పేద ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం ఉచితంగా ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు సీతారాంపురం గ్రామములో సన్న బియ్యం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రారంభించిన ఏలూరి రామ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలు మూడు పూటల భోజనం సంతృప్తిగా చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. అనంతారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ తుమ్మడిన్నీస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల ఈ సన్న బియ్యాన్ని ఉచితముగా తెల్ల రేషన్ కార్డుదారులకు మీ గ్రామంలో ఉన్న రేషన్ షాపుల ద్వారా అందిస్తారని అన్నారు. నిరుపేదలను గుర్తించి ఇలాంటి పథకాలను అమలు పరిచినందుకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిలా ఐలయ్యకు కృతజ్ఞతలు చేశారు. ఈ కార్యక్రమాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మొగిలిపాక రామ్ నరసయ్య, సీనియర్ నాయకులు మలిపెద్ది మాధవరెడ్డి, కాలి వెంకన్న, పాల సంఘం చైర్మన్ రామ్ దయాకర్ రెడ్డి, కూరెళ్ళ స్వామి,డీలర్ గుండు హరికిషన్, అంగన్వాడీ టీచర్ జీ వాని, ఆశ వర్కర్లు కవిత, లావణ్య, మచ్చ మల్లారెడ్డి, మల్లిపెద్ది సోమిరెడ్డి, దాసరి స్వామి, యూత్ అధ్యక్షుడు మచ్చ శివారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీసీ రవి కుమార్ గగన్ పహాడ్ వద్ద నీటి నిల్వ కేంద్రం నిర్వహణపై సత్వర తనిఖీ"

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డు గగన్ పహాడ్ వద్ద ఉన్న నీటి నిల్వ కేంద్రాన్ని శుక్రవారం డీసీ రవి కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్శనలో ఆయన నీటి నిల్వ కేంద్రం నిర్వహణ, పరిశుభ్రత, నీటి నాణ్యత, దోమల నివారణ చర్యలు, మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయో అనే అంశాలను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా డీసీ రవి కుమార్ అధికారులకు నీటి నిల్వ కేంద్రాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన



సూచించారు. ఈ సందర్భంగా డీసీ రవి కుమార్ మాట్లాడుతూ, "నీటి నిల్వ కేంద్రాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని" అధికారులను ఆదేశించారు.

# సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే నిలిచిపోయే గొప్ప విషయం

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చండూరు క్రైమ్ మిర్రర్:** సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే నిలిచిపోయే గొప్ప విషయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చండూరులో ఆయన శుక్రవారం సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 16 నెలల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ చేసింది అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం , 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు, సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆలోచన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి తెలంగాణ ప్రజల తరపున మునుగోడు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వంలో ఉప ఎన్నిక వస్తేనే రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వంలో ఉప ఎన్నికలు లేకపోయినా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో పింఛన్లు రేషన్ కార్డులు, పేదవారికి ఇల్లు కట్టించే బాధ్యత తనది అన్నారు నియోజకవర్గంలో అక్రమంగా మద్యం అమ్మిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బెల్ట్ షాపులు మూసివేసిన చాటుమాటుగా మద్యం అమ్మే వాళ్లను ఉపేక్షించమని కేసులు పెట్టించి జైలుకు పంపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అయినా బిజెపి పార్టీ అయినా టీఆర్ఎస్ పార్టీ అయినా ఏ పార్టీ నాయకుడైన అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.తప్పు చేసిన వ్యక్తి విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు తను ఎప్పుడూ ధర్మం వైపే పని చేస్తానని,ధర్మం వైపే ఉంటానన్నారు. అంతకు ముందు బంగారు గడ్డలో నూతనంగా మంజూరైన ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

# 'పది' తర్వాత భవిష్యత్తు ఎంపికను పూర్తి అవగాహనతో ఎంచుకోవాలి

## నాగర్ కర్నూల్ డిఇఓ ఏ రమేష్ కుమార్




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** విద్యార్థులు పదవ తరగతి తర్వాత జీవితాన్ని, భవిష్యత్తును, కెరీర్ ను నిర్ణయిస్తుందని.. ఒకవేళ ఇప్పుడు తప్పటడుగు వేస్తే జీవితాంతం సర్దుకుపోతూ గడపాల్సిందేనని, అందుకే ఇప్పుడు తీసుకునే నిర్ణయం తెలివైనదై ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వార్షిక పరీక్షలు రాసిన పదో తరగతి విద్యార్థులకు రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కెరీర్ గైడెన్స్ పేర టీ-శాట్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ బిజినపల్లి కేజీబీవీ నుండి పదో తరగతి విద్యార్థులతో కలిసి వీక్షించారు. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా, విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి కోర్సుల వివరాలు తెలిపే విషయ నిపుణులు విద్యార్థులకు పదో తరగతి తర్వాత తీసుకోవలసిన ప్రణాళికలను వివరించారు. అనంతరం విద్యార్థులతో డిఇఓ మాట్లాడుతూ... విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా కెరీర్ను ఎంపిక చేసుకునేదై ఉండాలని భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దేదై ఉండాలని సూచించారు. విద్యార్థులు ఇప్పుడు తీసుకునే నిర్ణయాలే భవిష్యత్తును నిర్ణయిస్తాయని అందుకు తగు గుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత చాలా ఎంపికలు అందుబాటులో ఉన్నాయని, సాధారణంగా విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకుని తదనుగుణమైన నిర్దిష్ట సబ్జెక్టును ఇంటర్‌లో ఎంచుకోవాలన్నారు. అయితే ఇంటర్ ఒక్కటే కెరీర్ ఆప్షన్ కాదని, ఇంకా వృత్తి విద్యా కోర్సులు, సర్టిఫికేట్ కోర్సులు, ఎంట్రీ-లెవల్ ఉద్యోగాల కోసం డిప్లొమా కోర్సు, పాలిటెక్నిక్ లేదా ఐటీఐ ని కూడా ఎంచుకోవచ్చని తెలిపారు. ఆ తర్వాత సొంతంగా వ్యాపారాలు కూడా ప్రారంభించవచ్చునని 10వ తరగతి తర్వాత ఏయే కోర్సులు అందుబాటులో ఉన్నాయి.. ఏదైనా కోర్సును ఎంచుకునే ముందు, విద్యార్థి తన ఆసక్తిని, అభిరుచిని ముందుగా అంచనా వేయాలని, ఎందుకంటే ఆసక్తికి సరిపోలని స్ట్రీమ్‌ని ఎంచుకుంటే భవిష్యత్తులో ఎన్నో సమస్యలు తలెత్తవచ్చునని తెలిపారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్ట్ ను ఎంచుకునే వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కెరీర్ కౌన్సెలర్ల నుంచి కూడా సహాయం పొందాలని సూచించారు. అనంతరం బిజినపల్లి కేజీబీవీలో నిర్వహించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో డిఈవో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, శోభారాణి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, బిజినపల్లి ఎంఈఓ రఘునందన్ శర్మ, కేజీబీవీ ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం జనగాం గ్రామంలో రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత మిషన్ ద్వారా రాష్ట్ర సగర( ఉప్పర )యువజన సంఘం అధ్యక్షుడు మార్క సురేష్ సగర నవీన దంపతుల సహకారంతో ఎదటి తిరుమలేశా సగర ఆధ్వర్యంలో ఆరెగూడెం, జనగాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సగర భగీరథ ఆత్మగౌరవభవనం ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేశ్ సగర ,యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు ఎదటి కృష్ణయ్య, సగర రాష్ట్ర యువజన సంఘం సభ్యులు కల్లెట్ల నాగరాజు సాగర్, ముత్యాల నాగేష్ సగర, బాకారం రాజీవ్ సగర, ఎదటి నందకుమార్ సగర, ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు జోష్న, మమత, కల్పన, ఉమశ్రీ,సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.





# స్వేరోస్ డివిజన్ అధ్యక్షుడిగా వట్టేపు కిషోర్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** స్వేరోస్ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షునిగా వట్టెపు కిషోర్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కల్వకుర్తి పట్టణంలో ప్రభుత్వ అతిథి గృహంలో శుక్రవారం స్వేరోస్ రాష్ట్ర, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో వట్టేపు కిషోర్ ను కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కిషోర్ కు నియామక పత్రాన్ని స్వేరోస్ రాష్ట్ర నాయకులు అశ్విన్ కుమార్, దుబ్బ నాగేష్ అందించారు. ఈ సందర్భంగా వట్టేపు కిషోర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన స్వేరోస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు..తనకి ఇచ్చిన పదవికి న్యాయం చేసే విధంగా, మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, పేద విద్యార్థులను అక్షరమే ఆయుధంగా మలచి ముందుకు సాగుతూ తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు..ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రమేష్, స్వేరస్ సీనియర్ నాయకులు జంగిలి నిరంజన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్, సోషల్ మీడియా ఇంచార్జ్ సంపత్ కుమార్, వంగూరు మండల అధ్యక్షులు దార్ల కసన్న, కల్వకుర్తి పట్టణ స్వేరోస్ ఇంచార్జ్ నెరటి మల్లేష్, మబ్బు బాను ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న బిజెపి నాయకులు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అమలు చేయనందున శుక్రవారం మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలం బోడంగిపర్తి మరియు తాస్కానిగూడెం గ్రామాల్లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వరుసగా తొమ్మిదో రోజు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడమైనది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వరికుప్పల గిరి, సీనియర్ నాయకులు బరిగెల లింగస్వామి, ఆవుల వెంకన్న యాదవ్, బూత్ అధ్యక్షులు కటుకూరి రామలింగం, ఆవుల అశోక్ యాదవ్, సరికొండ సైదులు, బూత్ ప్రధాన కార్యదర్శులు సరికొండ సైదులు, ఆవుల స్వామి, సాగర్ల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# చండూరు పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా కారింగు పల్లవి



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు కు చెందిన కారింగ్ పల్లవిని పట్టణ కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమిస్తూ ఆ విభాగం జిల్లా అధ్యక్షురాలు గోపగోని మాధవి శుక్రవారం జిల్లా కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పల్లవి చండూరు కు చేరుకొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తన నియమాకానికి సహకరించిన వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేర్చేలా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని వినియోగించుకోవాలి...!

- పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డే రాములు...!
- ఆర్యతలలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభం...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రేషన్‌కార్డు లబ్ధి దారులందరు వినియోగించుకోవాలని పీఏసిఎస్ చైర్మన్ రాంరెడ్డి,మాజీ సర్పంచ్ వడ్డే రాములు అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఆర్యతల గ్రామంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పీఏసిఎస్ చైర్మన్ రాంరెడ్డి,మాజీ సర్పంచ్ వడ్డే రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని చెప్పారు.రాష్ట్రంలో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయమని అన్నారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, నాయకులు వెంకటరమణ, బ్రహ్మారెడ్డి, రాంచంద్రరెడ్డి, దేవయ్య, డీలర్ వెంకట్ రెడ్డి,రేషన్ లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పెట్టుబడిదారులకు వక్ఫ్ స్థలాలను కట్టబెట్టే కుట్ర

- వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలి
- కల్వకుర్తిలో ఆర్డీఓకు వినతిపత్రం అందజేత




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పేద ముస్లింలకు దక్కాల్సిన వక్ఫ్ బోర్డు ఆస్తులను పెట్టుబడిదారుల కట్టబెడేందుకు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును తెరపైకి తీసుకువచ్చి పార్లమెంట్ లో ఆమోదింపజేసిందని వెంటనే వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని వక్ఫ్ బచావో కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్స్ సయ్యద్ మసూద్, షేక్ ఏజాస్, జహీర్, అబ్దుల్ ఖాదర్, మొక్తదర్ లు పేర్కొన్నారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కల్వకుర్తి పట్టణంలోని జామా మసీదు నుండి ముస్లిం మత గురువులు, యువకులు మహబూబ్ నగర్ చౌరస్తా వరకు పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం యువకులు రోడ్డుపై బైఠాయించి పార్లమెంట్ లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లును కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీష్ కుమార్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని కోరుతూ వక్ఫ్ బచావో కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్లు పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనునాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ బిల్లు ఆమోదం పొందడం వల్ల మత స్వేచ్ఛ సమానత్వానికి హామీ ఇచ్చే రాజ్యాంగంలోని 14, 25, 26 ఆర్టికల్స్ ఉల్లంఘనతో పాటు మతపరమైన స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడం ముస్లింల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు. వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చినట్లయితే మసీదులు, ఈద్గాలు, దర్గాలు, అషూర్ ఖానాలు, స్మశాన వాటికలు వంటి మతపరమైన ప్రదేశాలతో సహా వక్ఫ్ ఆస్తులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ బోర్డుల అధికారాన్ని నిర్వీర్యం చేయడంతో వక్ఫ్ ఆస్తులను కబ్జాదారులకు రెగ్యులర్ చేసుకోవడానికి మార్గం సుగమం చేస్తుందని మండిపడ్డారు. వక్ఫ్ బిల్లును ప్రస్తుత ప్రతిపక్ష ఇండియా కూటమినేతలు, ముస్లిం పర్సనల్ లా బోర్డుతో పాటు దేశంలోని వివిధ ముస్లిం సంఘాలు, ప్రజా మేధావి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. పార్లమెంట్ లో ఆమోద ముద్రపడ్డ వక్ఫ్ బిల్లును కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మత గురువులు వకీల్ మౌలానా, ఓవైజ్ మౌలానా, అమీర్ మౌలానా లతో పాటు వక్ఫ్ బచావో కల్వకుర్తి కమిటీ సభ్యులు పప్పు, మక్బూల్, విక్కీ, హాజి, ఖాదర్, సోఫీ, సలాం, సోహెల్, ఆరీఫ్, అఖిల్, ఖదీర్, షారూక్ ఖాన్, అబుబాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు బారెడు సౌకర్యాలు మూరెడు

- వసూళ్లలో లక్ష్యం ఉంటుంది, సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం ఉంటుంది
- స్థానిక సంస్థలకు నిధుల సమస్య "అవినీతితోనే"





**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** వీలైనంత ఎక్కువగా ప్రజల నుండి పన్నులు రాబట్టడమే లక్ష్యంగా ప్రజలపై ఆస్తి పన్ను పేరిట మోయలేని భారం అధికారులు ప్రతిపాదిస్తే ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆమోదించారు. పెంచిన పన్నుల స్థాయిలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారా అంటే అది లేదు, ఆస్తి పన్నులపై వడ్డీ మాఫీ పథకం కొంత ఊరట ఇచ్చిన ప్రతి ఏటా ఇలాంటి పరిస్థితులు ఉండవు కదా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో భారీగా పెంచిన ఇంటి పన్నులతో కార్పొరేషన్ పరిధిలోని ప్రజలపై మోయలేని భారాన్ని మోపారు. ఇంటి పన్నులు వసూలే లక్ష్యంగా పెట్టుకున్న అధికారులు అంతే లక్ష్యంగా అవినీతి లేకుండా అభివృద్ధి పనుల్లో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజల్లోని భావన, 800రూపాయలు ఉన్న ఇంటి పన్నును అమాంతం 6000 రూపాయలకు పెంచితే పేద ప్రజల నడ్డి విరచడమే అవుతుంది, రకరకాల పన్నుల పేరిట డబ్బులు వసూలు చేస్తున్న అధికారులను ప్రజాప్రతినిధులను అభివృద్ధిపై ప్రశ్నిస్తే నిధుల కొరత ఉందని గత ఐదు ఏళ్ళుగా మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో చెప్పడం చూసాము, అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అవినీతి లేకుండా వ్యవహరిస్తే అసలు స్థానిక సంస్థలకు నిధుల కొరతే ఉండదని అందరి అభిప్రాయము. పన్నుల కోసం పని కట్టుకొని క్షేత్రస్థాయిలో పర్యటించే అధికారులు అంతే లక్ష్యంగా సమస్యలను తెలుసుకోవడానికి పరిష్కరించడానికి క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది. కాంట్రాక్టు పనుల్లో భాగం కావాలనుకుంటారు కానీ అభివృద్ధి పనులకు ప్రణాళికలు రచించడంలో మాత్రం భాగస్వాములు కావడం లేదు, కానంతవరకు స్థానిక సంస్థలకు నిధుల సమస్య ఉంటుంది దీని వలన ప్రజలపై మోయలేని భారాలు కొనసాగుతూనే ఉంటాయి. గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిక పన్నుల పెంపుపై కార్పొరేషన్ పరిధిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం దాటిన పెంచిన పన్నుల విషయం పట్టించుకోకపోవడం ఇక్కడి ప్రజలకు నష్టదాయకమని చెప్పొచ్చు, గత ప్రభుత్వ హయాంలోనే ఇంటి పన్నుల పెంపు జరిగిందని, భారీగా పెంచిన ఇంటి పన్నుల విషయంలో కాంగ్రెస్ బీఆర్ఎస్పార్టీలే కారణంగా కనిపిస్తున్న తమ ఉనికి కోసమే ఆందోళనలు చేస్తున్నారని విషయం ప్రజలు గ్రహించకపోరు.

# కాంగ్రెస్ పార్టీ చేసిన దేశ ద్రోహపు చర్యలను సమాజానికి వివరిస్తం.జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో చేస్తున్న యాత్రలు బూటకం. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారిని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అవమానించారని ఆయనను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న పాదయాత్రలు వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్లుందని అంబేద్కర్ ను అవమానించి ప్రజాస్వామ్యన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీ చేసిన దేశద్రోహపు చర్యలను ప్రజలకు తెలియజేస్తామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అసెంబ్లీ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యంలు పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులు లేని కాశ్మీర్ ను తయారు చేసిందని ఈశాన్య భారతదేశంలో ఎనిమిది రాష్ట్రాల్లో హిందువులను మైనార్టీలుగా చేసి నిత్యం ఆశాంతికి దారి తీసిందన్నారు.370 ఆర్టికల్, 35(%గా%) లాంటి అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచలేదని అంబేద్కర్ గారిని కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించి 1962లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అంబేద్కర్ పై నెహ్రూ ఇంట్లో పనిమనిషిని పోటీకి దింపి దుష్ప్రచారం చేసి ఓడించిన కాంగ్రెస్ పార్టీకి జై భీమ్ అని ఉచ్చరించే నైతిక హక్కు లేదన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు సవరించి 1975లో ఎమర్జెన్సీ విధించి సెక్యులర్ అనే పదాన్ని చేర్చి అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్ పార్టీ బీజేపీని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఇందిరాగాంధీ హయాంలో పట్టుబడిన తొంబైమూడు వేల మంది పాక్ సైనికులను వదిలిపెట్టి జయించబడిన పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను పాకిస్తాన్ కు బహుమతిగా ఇచ్చిందని 90వేల చ.కి.మీ. భూభాగంతో పాటు కైలాస మానస సరోవరంను చైనాకు అప్పగించిందని ఇవన్నీ మరచిపోయి పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ బిజెపి హయాంలో అరవైనాలుగు వేల చ.కి.మీ. చైనా ఆక్రమించిందని దుష్ప్రచారం చేసి దేశం పరువుతీస్తున్నాడని అన్నారు.జమ్మూ కాశ్మీర్ లో రోహింగ్యాలకు పునరావాసం కల్పించి బంగ్లాదేశ్ ముస్లింలను దేశంలోకి చొప్పించి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని అన్నారు. %చీ=జ% ని వ్యతిరేకించి రాత్రి రెండు గంటలకు సుప్రీంకోర్టు తలుపులు తెరిపించి శిక్ష పడిన దేశద్రోహులను రక్షించే ప్రయత్నం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. 2700 వందల మంది సిక్కులను ఊచకోత కోసి వందేమాతర గీతాన్ని జాతీయ గీతంగా ఆలపించకుండ చేసి 26/11 దాడుల వెనుక హిందువుల హస్తం ఉందని చెప్పిన పార్టీ కాంగ్రెస్ అని 1966లో గోరక్షక ఉద్యమకారలైన సాధుసంతువులపై తుపాకీ గుళ్ల వర్షం కురిపించి వందలాది మంది పొట్టన పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి జైబాపు అనే హక్కు లేదన్నారు. హజ్ యాత్రకు సబ్సిడీ ఇచ్చి అమర్ నాథ్ యాత్రకు పన్ను వేసింది కాంగ్రెస్ పార్టీ అని గుజరాత్ లో సర్దార్ పటేల్ సోమనాథ్ మందిరాన్ని నిర్మించుకున్నాడని విరోధించి ప్రారంభోత్సవానికి వెళ్లకుండ అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ ను విరోధించిందని ఇంతటి నీచమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీని విమర్శించడం మానుకొని కాంగ్రెస్ చేసిన తప్పులకు దేశప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ పట్ల గౌరవం ఉంటే 1993 లో భారతరత్న ప్రకటించి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీజేపీకి అంబేద్కర్ పట్ల రాజ్యాంగం పట్ల గౌరవం ఉంది కాబట్టే పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించి భారతరత్న ప్రధానం చేసి రాజ్యాంగ విలువలకు లోబడి నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొంది మూడవసారి అధికారంలోకి వచ్చిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తెరగాలి అన్నారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్ మండల బిజెపి నాయకులు అనుమాండ్ల రాఘవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బోయపోతు రాజు,లక్కాకుల వెంకటేష్, చెవులమద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.



# చండూరు టౌన్ లో రోడ్డు విస్తరణను పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశం



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు పట్టణంలో నిలిచిపోయిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు పనులకు వెంటనే సెంట్రల్ లైన్ ఫిక్స్ చేసి మార్కింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఎమ్మెల్యే కుమార్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశం ఇచ్చారు. శుక్రవారం మునుగోడు లోని తన క్యాంపు కార్యాలయంలో చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులపైన సమీక్ష నిర్వహించారు. రోడ్డు మీదికి వచ్చిన ఇల్లీగల్ బాల్కనీ నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలిచ్చారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న 400 మీటర్ల రోడ్డు వెడల్పు కు సెంట్రల్ లైన్ ఫిక్స్ చేసి మార్కింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.. రెండు కిలోమీటర్ల పొడవుతో చండూరు పట్టణంలో కొనసాగుతున్న రోడ్డు వెడల్పు పనులు 1600 మీటర్ల పొడవు వరకు పూర్తయ్యాయి... మిగిలిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎన్ని ఫీట్ల వరకు రోడ్డు వేయొచ్చు, ఆ తర్వాత రోడ్డు వెడల్పు లో ఇరువైపులా ఎంతమంది ప్రైవేట్ ఆస్తులు కోల్పోయే అవకాశం ఉంది అనే విషయాలకు సంబంధించి సమగ్రమైన రిపోర్టు అందజేయాలని అధికారులను ఆదేశించారు... మనం శాశ్వతం కాదని మనం చేసే అభివృద్ధి శాశ్వతమని ఇప్పుడు చేసే రోడ్డు వెడల్పు పనులు రాబోయే 25 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు పనికొస్తాయని అన్నారు.. రోడ్డు వెడల్పు అభివృద్ధిలో ఆస్తులు కోల్పోయే వారికి వీలైనంత వరకు ఎవరికి నష్టం కాకుండా చేస్తానని హామీ ఇచ్చారు..ఈ రెండు కిలోమీటర్ల రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులే కాకుండా భవిష్యత్తులో 6 కిలోమీటర్లు ఉన్న చండూరు మున్సిపాలిటీ పరిధి వరకు రోడ్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. చండూరు పట్టణంలో 60 ఫీట్ల వెడల్పుతో అంతర్గత రహదారులను అభివృద్ధి చేసుకోవాలని.. వీటితోపాటు రాబోయే 25 సంవత్సరాలకు సరిపడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు..ఈ సమీక్ష సమావేశంలో చండూరు మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఈ ఈ సత్యనారాయణ, షాపులు కోల్పోతున్న యజమానులు, చండూరు నాయకులు పాల్గొన్నారు....

# ఉపాధ్యాయురాలు శ్యామల కు ఘనంగా వీడ్కోలు సమావేశం....!

- బదిలీలు సాధారణమే వారు చేసిన సేవలే గుర్తుండి పోతాయి...!
- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి...!



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు :** బదిలీ పై వెళుతున్న ఉపాధ్యాయురాలుని ఘనంగా సన్మానించారు గ్రామస్తులు రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం మహదేవ్ పూర్ గ్రామం లో గత 14 సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయురాలు శ్యామల ఫరూక్ నగర్ మండలం కి బదిలీ పై వెళ్లారు వారి సేవలను గుర్తు చేస్తూ ప్రధానోపాధ్యాయురాలు రజిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయు రాలు శ్యామలను గ్రామస్తులతో కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా విచ్చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు, వీరు మాట్లాడుతూ బదిలీలు అనేది ప్రతి ఉద్యోగికి సర్వసాధారణం అని 14 సంవత్సరాలు ఇక్కడ సేవలు అందించిన ఉపాధ్యాయురాలు శ్యామల ని గ్రామస్తులు విద్యార్థులు ఎన్నడూ మరచి పోలేరు అని వారు చేసిన సేవలే ఇక్కడ చిరస్థాయిగా నిలిచి పోతాయి అని అన్నారు. అదేవిధముగా ఈ పాఠశాల కు ఏదయినా సమస్యలు ఉంటే నా వంతు సహకారం అందిస్తాను అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాజారామేశ్వర్ రెడ్డి, రాంచెంద్రయ్య, పులిందర్ రెడ్డి, రవిందర్ రెడ్డి తదితర గ్రామస్తులు పలువురు తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# శ్రీరామనవమి శోభాయాత్ర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**కూకట్ పల్లి, ఏప్రిల్ 04 (క్రైమ్ మిర్రర్):**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని శ్రీ రామనవమిని పురస్కరించుకొని ఆదివారం నాడు నిర్వహించనున్న శోభాయాత్రను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని శ్రీరామ భక్త హనుమాన్ హిందూ రాష్ట్ర సమితి అధ్యక్షులు శ్రీ పెండ్యాల నాగరాజు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆల్విన్ కాలనీ ఫేస్-1 లోని హనుమాన్ ఆలయంలో కార్యవర్గ సభ్యులతో కలిసి శోభాయాత్రకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 4 గంటలకు అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. వివిధ కాలనీలకు చెందిన హిందూ నేతలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రాము, వెంకటస్వామి రెడ్డి, అభిషేక్, నవీన్, సతీష్ లతో పాటు నేతలు, స్థానికులు శివకుమార్, రామకృష్ణ, ప్రకాష్, నరసింహారెడ్డి, రాయల్, అత్తరి రమేష్, సోమయ్య, కుమారచారి, వెంకటేశ్వర్ గౌడ్, వెంకటస్వామి, నాగరాజు, జయరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరూ రాజీవ్ వికాస్ కు దరఖాస్తు చేసుకోవాలి

**యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాలరాజు**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన ప్రతి నిరుద్యోగి దరఖాస్తు చేసుకోవాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలరాజ్ సూచించారు. రూ. 6వేల కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకిలి కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురి అయిన నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొకవైపు ఉపాధి అవకాశాల్ని పెంపొందించడం కోసం సబ్సిడీతో లోన్ అందించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. దీనికి సహకరించిన క్యాబినెట్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఇన్చార్జిలకు, బీసీ కమిషన్ చైర్మన్, ఎస్సీ కమిషన్ చైర్మన్ లకు యువజన కాంగ్రెస్ తరుపున బాల్ రాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అంగన్వాడి సెంటర్లలో గర్భవతులకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించరు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ సెక్టార్ లోని రాఘవపట్నం, రాపల్లి, శంకర్రావుపేట, వేణుగుమట్ల ఇబ్రహీం నగర్, ఇశ్రాజపల్లి, బొంకూరు, బి బి రాజుపల్లి అంగన్వాడి సెంటర్లలో గర్భవతులకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ తల్లులకు సరైన పోషణ పోషకాహారం గురించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది పిల్లలకు ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం అందించాలని తల్లులకు చెప్పడం జరిగింది ప్రతినెల అంగన్వాడి కేంద్రానికి పిల్లలను తీసుకొని వచ్చి పిల్లల బరువులను ఎత్తులను చూపించుకోవాలని తల్లులకు వివరించి చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి, సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు వి. రమాదేవి, ఎస్ రమాదేవి, జలజ, స్వప్న ,రాజేశ్వరి, లక్ష్మి, టి రమాదేవి ,హేమలత ,పద్మ, సత్యమ్మ, విజయ, సాయి లత,సునీత, శాంత, శ్యామలత తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ కార్పొరేషన్ లో పరిధిలోని రేషన్ షాపులను సందర్శించిన కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి రేషన్ షాపులను,సందర్శించి అక్కడ మోడీ ఫోటోను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి రేషన్ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని, ఈ సన్న బియ్యం 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ఒక్క కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని, ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని ముందుగా ప్రజలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆరు గ్యారెంటీలు అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కిషోర్ ధ్యాసాన్ని తిరుపతిరెడ్డి దినేష్, సాదు వేణుగోపాల్ రెడ్డి, కోట్ల గోపాల్, ఆకుల రాజు, అంజిరెడ్డి. ప్రశాంత్ రెడ్డి పాండురంగారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సంపట్ల అనిల్, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాజీవ్ యువ వికాస్ పథకంలో 51 దరఖాస్తులు స్వీకరించిన ఆర్పీలు హేమలత, మణెమ్మ



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ సర్కిల్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి పరిధిలో టీ ఎన్ జి ఓఎస్ వార్డ్ కార్యాలయంలో ఆన్లైన్ లో చేసుకున్న రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తులను ఆర్పీలు హేమలత, మణెమ్మ లు దరఖాస్తులను ఎస్ సి 13, ఎస్ టీ 01, బి సి 33, ఓ సి 04 మొత్తం 51 శుక్రవారం ఉదయం10 గంటల నుంచి 4 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్పీలు హేమలత , మణెమ్మ మాట్లాడుతూ "ఈ పథకం ద్వారా యువతకు అనేక అవకాశాలు లభిస్తాయి, వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసే విధంగా పనులు తీసుకురావడం ముఖ్యమైంది. యువతకు ఇలాంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తును మెరుగుపరచడానికి సహాయపడతాయి" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పథకం ద్వారా అనేక యువకులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు గట్టి అవకాశాలను పొందుతున్నారు. సమాజంలో యువతకు మేలు చేసే ఆలోచనలు, అవకాశాలు మేము కూడా సాధ్యమైనంత వరకు అందిస్తామని వారీ చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్ పద్మాలత మహిళాలు పాల్గొన్నారు.

## ప్రతిభ బ్లూమ్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు.

**కోదాడ : ఏప్రిల్ 04 ( క్రైమ్ మిర్రర్):** ప్రతిభ బ్లూమ్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం కోదాడ నయా నగర్ ప్రతిభ బ్లూమ్స్ స్కూల్ విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక నృత్యాలతో ఆనందింపజేశారు. ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థుని విద్యార్థులకు విద్యా క్రీడలు మరియు కలలు వంటి రంగాలలో విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు ప్రిన్సిపల్ మహమ్మద్ షేర్ అలీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## ఉస్మాన్ పూర ( ఎన్ సి ఎల్ పి ) అంగన్వాడీ సెంటర్ లో గర్భిణీలకు శ్రీమంతం, 6నెలలు దాటినా పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని అర్బన్ ఉస్మాన్ పూర ( ఎన్ సి ఎల్ పి ) అంగన్వాడీ సెంటర్ లో జగిత్యాల ప్రాజెక్టు సి డి పి ఓ మమత అధ్యక్షతన కొత్త గర్భిణీలను ఆహ్వానించడం, గర్భిణీల న్యూ రిజిస్ట్రేషన్ గర్భవతులకు శ్రీమంతం, 6నెలలు దాటినా పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్టు సి డి పి ఓ మమత మాట్లాడుతూ గర్భిణిలు మంచి ఆహారం తీసుకోవాలి అని, డెలివరీ అయ్యే వరకు జాగ్రత్తలు పాటించాలని తెలుపడం జరిగింది. చిన్న పిల్లల తల్లితండ్రులకు ఎలాంటి ఆహారం తినిపించాలి, ఎంత పరిమాణంలో ఆహారం తినిపించాలి అని తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్టు సి డి పి ఓ మమత, అంగన్వాడీ టీచర్ రీజ్వాన, తల్లులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

## గ్రూప్ వన్ విజేతను అభినందించిన దండు గణేష్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** గ్రూప్ వన్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంక్ సాధించిన బాలాపూర్ మండలం మాజీ కార్పొరేటర్ లావణ్య బీరప్ప దంపతుల కుమార్తె కృతికను వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ మహేశ్వరి జైహింద్ కుమార్. కృతిక పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల గ్రూప్ వన్ పరీక్షల్లో సత్తా చాటడం సంతోషమని ముందు ముందు ఉన్నత పదవులు అలంకరించాలని దండు గణేష్ తెలిపారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

- ఖమ్మంలో ముస్లింల నిరసన ప్రదర్శన

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ముస్లిం పై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని ముస్లింల హక్కులను హరిస్తున్న మోడీ ప్రభుత్వం వైఖరి మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం రేవతి సెంటర్ వద్ద ఉన్న మస్జీద్- ఎ-వాహిదియా కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. శ్రీదేవి ఆసుపత్రి వరకు ప్రదర్శన కొనసాగింది. అనంతరం అవాజ్ గౌస్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివా రెడ్డి ముఫ్తీ అమీర్ హమ్జ అవాజ్ గౌస్ లు మాట్లాడుతూ ఒక పథకం ప్రకారంగా బీజేపీ ఆర్ ఎస్ ఎస్ విశ్వ హిందూపరిషత్ బజరంగ్దళ్ ఏజెండా ను అమలు చేస్తూ ముస్లింపై కావాలని అణచి వేసేందుకు నల్ల చట్టాలను తీసుకుస్తున్నారు.వాక్ఫ్ ఆస్తులను బడాబాబులకు అమ్మటం కోసం ఈ బిల్లు ని తీసుకొచ్చారని అర్ధరాత్రి 2:30 కి బిల్లు ని అమోదించటం ప్రజలను ప్రక్కదోవ పట్టియటం ఆగమేఘాల పై ఈ బిల్లు ని ఎందుకు అమోదించారు.ఈ చట్టాన్ని ఎందుకు తీసుకోచ్చారు కేవలం ఒకటే లక్ష్యం మైనార్టీల వద్ద వున్నా వక్ఫ్ భూములను కజేయాలనీ మైనార్టీలకు వున్నటువంటి ఆధారాన్ని తీసేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. ముస్లిం ల గురించి మాట్లాడే అర్హత మోడీ కి వుందా పార్లమెంట్ లో కానీ రాజ్యసభ లో కానీ ఒక్క ముస్లిం కి కూడా అవకాశం కలిపించని ఈ బీజేపీ ప్రభుత్వం మైనార్టీ హక్కుల గురించి అర్ధరాత్రి వరకు మాట్లాడటం సిగ్గు చేటు అయిన విషయం అని విద్య ఉపాధి వైద్యం అధిక ధరలు దీని మీద మాట్లాడకుండా కేవలం ఉదయం లేస్తే ముస్లింలను కించపరుస్తూ దేశాన్ని విభజించే ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను మతోన్మాదం వైపు నెట్టుతు గోది మీడియా అన్ని ఛానల్స్ లో 24 గంటలు నిర్వహించే దేశాన్ని ముక్కలు చేసే మతోన్మాదాన్ని పోషించే చర్చ వేదికల తో ప్రజలను ప్రక్క దోవ పట్టించారాని హిజాబ్ ట్రిబుల్ తలాఖ్ హలాల్ బుల్డజర్ అన్ని రకాల వేధింపులు చట్టాలతో ముస్లిం మైనార్టీలను భయ భ్రంతులను చేసి చివరికి వారికీ వున్నా భూములు కజేయటం కోసం వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని తీసుకొచ్చారని తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి అవాజ్ జిల్లా కార్యదర్శి గౌస్ ముఫ్తీ అమీర్ హమ్జ ఎండీ రెహమాన్ రసూల్ షకీల్ అబ్దుల్ ఎండీ ఇస్మాయిల్ మస్తాన్ ముబీన్ మీరా ఖాసీం పాషా తదితరులు పెద్దలు పాల్గున్నారు.



# వైరాలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

- అత్యాధునిక వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి పటిష్ట చర్యలు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ) :**విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు విద్యార్థులకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో మెదటి విడతలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా శుక్రవారం వైరా పట్టణంలో నూతనంగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కు అనువైన స్థలాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ముందుగా కెవిపిఎం కళాశాల తరువాత తెలంగాణ గురుకుల పాఠశాలలను తిరిగి విశాలమైన భవనాలు ప్లే గ్రౌండ్ లకు సరిపడ స్థలం కోసం సాధ్యసాధ్యలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా వేలకు పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తారని దానికి అనుగుణంగా అనువైన స్థలం ను సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని ఇందులో భాగంగా మౌళిక వసతులు ప్రభుత్వం ఆలోచనతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని క్రీడలు ఆడేందుకు వీలుగా విశాలమైన మైదానాలు కోర్టులు ఏర్పాటు కు అనువైన స్థలం ను ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని కలెక్టర్ అన్నారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో నరసింహారావు వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో పేదలకు సన్నబియ్యం

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలో కొర్ర తండాలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చౌకదారుల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తండావాసులకి బియ్యాన్ని అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గిరిజన ప్రాంత ప్రజలకు అభివృద్ధి చేకూరుస్తూ ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రతి ఒక్క గిరిజన వాసులు తండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్ నాయక్, కోర్ర జాగ్రామ్ నాయక్,మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాం, మాజీ ఉప సర్పంచ్ కొర్ర నాను,శంకర్, కొర్ర శ్రీను నాయక్, శంకర్ నాయక్, మంగ్త నాయక్,గోవర్ధన్,కరంటోత్ రాములు, కొర్ర మోహన్,లాల్ సింగ్,కొర్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు



## నర్సాపూర్ లో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య నినాదాల యుద్ధం

- "జై సునీతమ్మ"- "జై దామోదర్ రాజనర్సింహ" అంటూ పరస్పరం నినాదాలు
- సన్నబియ్యం, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కార్యక్రమంలో ఉద్రిక్తత
- మైక్ ఇవ్వాలని తహసీల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 04:** మెదక్ జిల్లా నర్సాపూర్ సాయికృష్ణ ఫంక్షన్ హాల్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో సన్నబియ్యం, కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య నినాదాల యుద్ధం జరిగింది. ఒకరి పై ఒకరు నినాదాలు చేస్తూ.. "జై సునీతమ్మ", "జై దామోదర్ రాజనర్సింహ" అంటూ పరస్పరం నినాదాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆగ్రహం అధికారుల తీరుపై మండిపడ్డారు. మంత్రి వెళ్ళిపోయిన తర్వాత స్టేజ్ పైకి వచ్చిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, చెక్కులు పంపిణీ చేయడానికి మైక్ ఇవ్వాలని కోరారు. స్పందన లేకపోవడంతో నర్సాపూర్ తహసీల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మైక్ ఇవ్వాలని పలుమార్లు కోరినా స్పందన లేకపోవడంతో తహసీల్దార్తో వాగ్వివాదానికి దిగారు. బిఆర్ఎస్ నాయకులు కూడా తహసీల్దార్తో వాగ్వాదంలో పాల్గొన్నారు..

## లార్డ్స్ ఒలింపియాడ్ లో ఘనంగా కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో ప్రి ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు చేసిన ప్రయోగాలు, ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన, ఆసక్తి కలుగజేస్తే ఆ విద్య నిరంతరం ఎదుగుతుందని, అట్టి విద్యను మరచిపోవడం జరగదని, అందుకే లార్డ్స్ విద్యా సంస్థ ప్రీ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానాన్ని అవలంభిస్తుందని తెలియజేసారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టంతో నేర్చుకున్న విద్య బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు. పేరెంట్స్ మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాల లో నేర్పే చదువును చూస్తే పిల్లల భవిష్యత్ మీద సంపూర్ణ నమ్మకం ఉందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ స్లాష్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

